

# రేపే సీఎం రేవంత్ రెడ్డి రాక

- కేంద్రీయ విద్యాలయం, నిమ్జ్ రోడ్డు ప్రారంభోత్సవం
- జహీరాబాద్ ప్రాంతంలో పలు రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఝరాసంగం, మే 21(సిరి న్యూస్):** ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి, మారుమూల ప్రాంతాల్లో నాణ్యమైన సీబీఎస్ఈ విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల క్రితం ఝరాసంగంలో కేంద్రీయ విద్యాలయాన్ని స్థాపించింది. గత దశాబ్ద కాలంగా అరకొర వసతులతో మండల కేంద్రంలో కొనసాగిన ఈ విద్యాలయం, 2024 అక్టోబర్ 14 నుంచి మాచ్నూర్ శివారులో నూతన భవనంలోకి తరలింది. ఈ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 ఎకరాల స్థలంతో పాటు సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ (సీపీడబ్ల్యూడీ) ద్వారా రూ.26 కోట్లు కేటాయించింది. కొత్త భవనంలో ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు రెండేసి తరగతి గదులు, సిబ్బంది నివాస గృహాలు, నీటి వసతి, శౌచాలయాలు, సీసీ కెమెరాల నిఘా, వాలీబాల్, బాస్కెట్ బాల్, కోకో, కబడ్డీ కోర్టులతో కూడిన క్రీడా ప్రాంగణం, పార్కింగ్ వ్యవస్థ, 24 గంటల విద్యుత్ సరఫరా, మంజీరా, మిషన్ భగీరథ నీటి సరఫరా వ్యవస్థలు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ర్యాంపులు, ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మించారు. పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో గత ఆరు నెలలుగా తరగతులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 425 మంది విద్యార్థులు 1 నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో మరో 40 మంది విద్యార్థులకు అవకాశం కల్పించారు. ఈ కేంద్రీయ విద్యాలయంతో పాటు, హుగ్గెల్లి ప్రధాన కూడలి నుంచి బర్దిపూర్ శివారులోని నిమ్జ్ వరకు రూ.100 కోట్ల వ్యయంతో 9.5 కిలోమీటర్ల 4వే రోడ్డు నిర్మాణం పూర్తయింది. ఈ రెండు ప్రాజెక్టుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఝరాసంగంలోని మాచ్నూర్ గ్రామ శివారులకు రానున్నారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రారంభోత్సవానికి హాజరు కావాలని పాఠశాల యాజమాన్యం సందేశాలు పంపంపడం జరిగింది.









## సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి

- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 21 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో 23న సీఎం పర్యటన ఏర్పాట్లను రేపటిలోగా పూర్తి చేయాలని టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో మాట్లాడుతూ హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ ఏర్పాటు ఎంతవరకు వచ్చాయో అని అడిగి తెలుసుకున్నారు. హెలిపాడ్ నుండి స్తభాస్తలి వేదిక వరకు రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ పనులు, రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ త్రాగునీరు, టాయిలెట్స్, సభకు హాజరయ్యే ప్రజల కు సదుపాయాలు అన్ని రేపటిలోగా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఆరుగురు తహసీల్దార్ల బదిలీ



**సంగారెడ్డి ప్రతినిధి, మే 21 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో ఆరుగురు తహసిల్దార్లు బదిలీ అయ్యారు. బుధవారం కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆరుగురు తహసీల్దార్లకు బదిలీ జారీ చేశారు. జిల్లాలో బదిలీ అయిన తహసీల్దార్ల వివరాలు సిహెచ్ రవీందర్ రెడ్డిని కోహిర్ తాసిల్దారుగా, ఎస్ సదానందం కలెక్టర్ కార్యాలయంలో సి సెక్షన్ సూపరిండెంట్ గా, బి జయరాంను సంగారెడ్డి తాసిల్దారుగా, ఏం దేవదాసును జిన్నారం తహసిల్దార్ గా, వై వెంకటేశంను అమీన్పూర్ తాసిల్దారుగా, బి సంధ్యను చౌటకూర్ తాసిల్దారుగా బదిలీ జరిగిన అధికారులు వెంటనే ఆయా స్థానాల్లో రిపోర్ట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# డంపింగ్ యార్డ్ మాకొద్దు

- నల్లవల్లి గ్రామ ప్రజల నిరసన
- మద్దతుగా నిలిచిన మంబాపూర్ తాజా మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్



**గుమ్మడిదల రూరల్, మే 21 (సిరి న్యూస్) :** గుమ్మడిద మండల పరిధిలోని నల్లవల్లి ప్యారా నగర్ గ్రామంలో నిర్మిస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నల్లవల్లి గ్రామ ప్రజలు నిరసనలు చేస్తున్న విషయం తెలిసింది. వారికి మద్దతుగా మంబాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్ మద్దతు తెలిపారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గుమ్మడిదల మండల పరిధిలో ఎక్కువగా ఉండేది రైతులు మాత్రమే ఇక్కడ పండించిన పంటలే హైదరాబాద్ కి పంపించడం జరుగుతుందన్నారు. అటువంటి పంటలను నాశనం చేస్తూ డంపింగ్ యార్డ్ నిర్మించడం వల్ల రైతాంగం నాశనం కావడం కాయమని అలాగే పాడి పశువులు జంతువులు మరణించడం జరుగుతుందన్నారు. డంపింగ్ యార్డ్ పొల్యూషన్ వల్ల చుట్టుపగల గ్రామ ప్రజలకు చిన్నపిల్లలకు అనేక రోగాలు రావడం జరుగుతుందన్నారు. మండలంలోని నల్లవల్లి ప్యారా నగర్ లో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్ ను ప్రభుత్వం దిగివచ్చి నిర్మిస్తున్న అటువంటి డంపింగ్ యార్డ్ ను ఎత్తి వేయాలన్నారు. లేని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంబాపూర్ తాజా మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**గుమ్మడిదల మే 21 (సిరి న్యూస్) :** దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో 33 /11 కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా బొంతపల్లి పారిశ్రామిక వాడలో గురువారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని గుమ్మడిదల ఏడి ఈ దుర్గాప్రసా ద్ తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేయడం కారణంగా బొంతపల్లి, దోమడుగు ఇండస్ట్రియల్ ఫీడర్లపై ఉన్న పరిశ్రమలతో పాటు నల్లవల్లి, సోలక్ పల్లి, శివనగర్ సబ్ స్టేషన్ లో మరమతుల కారణంగా ఆయా గ్రామాలకు గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా కానందున వినియోగదారులు పారిశ్రామికవేత్తలు సహకరించాలని వారు కోరారు. ఆయనతోపాటు బొంతపల్లి ఏఈ రవీందర్, జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.